ఘనంగా డా. బీఆర్ అంబేడ్కర్ జయంతి



కొంపల్లిలో జెమ్మి నాగమణి దేవేందర్‌ల ఆధ్వర్యంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకలు



సూరారంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, నాయకులు

భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, సంక్షేమ సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరించిన అంబేడ్కర్ భారత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని నిర్మించడంలో క్రియాశీలకంగా వ్యవహరించారని వక్తలు కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి... వారి హక్కులకు పెద్దపీట వేశారని గుర్తుచేశారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

– కుత్బుల్లాపూర్



అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రాజీవ్‌యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



షిర్డీ హిల్స్‌లో శ్రీసాయి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు



దేవేందర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న మహా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్



సూరారంలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు



డీపోచంపల్లిలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి



భౌరంపేట్‌లో కౌన్సిలర్ సర్పారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



భౌరంపేట్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ



చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



దూలపల్లిలో కాంగ్రెస్ నేత బైరి భాస్కర్‌గౌడ్



సూరారంలో నివాళులర్పిస్తున్న బీజేపీ నేత ఎస్.మల్లారెడ్డి



షాపూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



బాచుపల్లిలో జైభీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

నేటి నుంచి స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

సుభాష్‌నగర్: గాజులరామారం శ్రీచిత్తారమ్మదేవినగర్‌లోని ఎస్సీఆర్ గ్లోబల్ హైస్కూల్‌లో ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎస్సీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 తేదీన సాయంత్రం 3 గంటలకు ప్రారంభమయ్యే శిక్షణ తరగతుల్లో స్పోకెన్ ఇంగ్లిష్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 7997995252లో సంప్రదించాలన్నారు.

ఫిర్యాదు చేస్తే స్పందన ఇలాగే ఉండాలి!

జీడిమెట్ల: ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి ఆటోలో రెండు తులాల బంగారం ఉన్న బ్యాగును ఆటోలో మరిచిపోయాడు. వెంటనే జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా ఆటోను కనిపెట్టి బాధితుడు మరిచిపోయిన బ్యాగును, బంగారాన్ని అందజేశారు. జీడిమెట్ల డీఐ డి.విజయ్‌నాయక్ వివరాల ప్రకారం.. గండిమైసమ్మ ప్రాంతానికి చెందిన చందర్ శనివారం తన కూతురుని ఆస్పత్రిలో చూపించేందుకు గండిమైసమ్మ నుంచి షాపూర్ నగర్ వరకు ఆటోలో వచ్చాడు. కొద్దిసేపటి తర్వాత తనతో పాటు తెచ్చుకున్న బ్యాగును ఆటోలో మరిచిపోయినట్లు గుర్తించాడు. వెంటనే జీడిమెట్ల పీఎస్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా ఆటోను గుర్తించి బ్యాగును తీసుకువచ్చి ఆదివారం బాధితుడికి అందజేశారు. బ్యాగుతో పాటు రూ.1.40లక్షల విలువచేసే బంగారాన్ని గుర్తించి తిరిగి అప్పగించిన పోలీసులకు చందర్ ధన్యవాదాలు తెలిపాడు.

రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం

సుభాష్‌నగర్: రక్తదానం మరొకరి ప్రాణాలు నిలుపుతుందని సూరారం సీఐ వెంకటేశం అన్నారు. ఆదివారం సూరారం తెలుగుతల్లి నగర్‌లోని మనం లైఫ్ సేవర్స్ సంస్థ, ఆరోహి బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తలసీమియా వ్యాధిగ్రస్తులు సహాయార్థం శిబిరం నిర్వహించడం అభినందనీయమని, సమాజిక సేవా కార్యక్రమాలకు తనపూర్తి సహాయం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పూల్ సింగ్, శ్రీను, సతీష్, కటారి బద్రి, మణి, మురళీకృష్ణ, లక్ష్మి, హేమ, మోహన్, సాయి, కిషోర్, అష్రఫ్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుయాదవ్‌కు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు

కుత్బుల్లాపూర్: లాస్య ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఓరుగంటి వెంకటేశ్వర్లుయాదవ్ విశ్వగురు వేరల్డ్ రికార్డ్స్ అవార్డును అందుకున్నారు. ప్రతిఏటా వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న వారికి లయన్ సత్యవోలు రాంబాబు నేతృత్వంలో అవార్డులు అందజేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో లాస్య ఇన్ఫోటెక్ సంస్థ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను స్థాపించి యువతో ఉద్యోగవకాశాలను పెంపొందిస్తు వస్తున్నారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో జస్టిస్ సుధ, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ మదనమోహన్‌ల చేతుల మీదుగా వెంకటేశ్వర్లుయాదవ్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే గ్రూప్ సీఎండీ శ్రీ గుమ్మిరామ్ రెడ్డి, సత్యవోలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆర్ట్ ఫెస్ట్

నిజాంపేట్: వరల్డ్ ఆర్ట్ డేను పురస్కరించుకుని ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్‌లోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలులో రిఫ్లెక్షన్స్ గురూస్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్ట్ ఫెస్ట్–2024ను నిర్వహించారు. ఇందులో పాల్గొన్న చిన్నారులు పెయింటింగ్‌లతో అబ్బురపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ నీలారెడ్డి, కార్పొరేటర్ చిట్ల దివాకర్‌లు ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుతో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులు రాణించాలని, దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ నాయకులు వెంగయ్య చౌదరీ, మేడా శ్రీనివాస్, మహిళా నాయకురాలు సబితరెడ్డి, ప్రముఖ పెయింటింగ్ ఆర్టిస్ట్ వివేక్ మహీంద్రా, సూర్య ప్రకాష్, రిఫ్లెక్షన్స్ గురుస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



జీడిమెట్ల: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సతీష్‌రెడ్డి వివరాల ప్రకారం.. రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్‌లోని వివేకానందస్వామి విగ్రహం వద్ద గుర్తు తెలియని మృతదేహం ఉందని ఆదివారం పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తి వయస్సు 40సంవత్సరాలు ఉంటుందని అనారోగ్యంతో మృతిచెంది ఉంటాడని పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే జీడిమెట్ల పీఎస్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

160 ప్యాకెట్ల చాక్లెట్లు, 4 కేజీల గంజాయి పౌడర్ స్వాధీనం

జగద్గిరిగుట్ట: గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రూ. 2.66 లక్షల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. జగద్గిరిగుట్ట, అంజయ్యనగర్‌లో మనోజ్‌కుమార్ అగర్వాల్ అనే వ్యక్తి జయశ్రీ ట్రేడర్స్ పేరుతో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అతను సొంత రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌కు చెందిన మోహన్ అనే వ్యక్తితో గంజాయి తెప్పించి ఇక్కడ విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ బృందం, జగద్గిరిగుట్ట పోలీసులు కిరాణా షాపుపై దాడులు చేశారు. అక్కడ నిల్వ ఉంచిన 160 ప్యాకెట్ల గంజాయి చాక్లెట్లు, 4 కేజీల గంజాయి పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.2.66 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. మనోజ్‌కుమార్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా మోహన్ పరారీలో ఉన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వస్తోంది

- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి
- కూన శ్రీశైలంగౌడ్ కాంగ్రెస్‌లోకి రావడం కొండంత బలం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్. చిత్రంలో కొలన్ హన్మంత్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని.. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ తిరిగి పార్టీలోకి రావడంతో కొండంత బలం వచ్చిందని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శ్రీశైలంగౌడ్ తిరిగి పార్టీలో చేరడంతో గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు కూన శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నా శ్రీశైలంగౌడ్ లక్ష ఓట్లు సాధించారని, ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ కనిపిస్తోందన్నారు. ఆయన తిరిగి కాంగ్రెస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. మల్కాజిగిరిలో ఎంపీ అభ్యర్థిని గెలిపించే విధంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

➡ అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... తాను 27 ఏళ్ల కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదిగానన్నారు. తిరిగి సొంత గూటికి చేరడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో మెజార్టీ స్థానాలతో పాటు మల్కాజిగిరి పార్లమెంట్‌ను సైతం కై వసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, పార్టీ కోఆర్డినేటర్ శోభారాణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జోష్నా శివారెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి, నేతలు చరణ్ కౌశిక్ యాదవ్, కొలన్ గోపాల్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, బొంగునూరి కిషోర్ కుమార్ రెడ్డి, బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, బండి శ్రీనివాస్‌గౌడ్, ఆర్. లక్ష్మి, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, గుంజ శ్రీనివాస్, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



మహిళా నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కూన శ్రీశైలంగౌడ్

సంక్షిప్త వార్తలు

మల్కాజ్‌గిరి కాంగ్రెస్ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు

నిజాంపేట్: మల్కాజ్‌గిరి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో–ఆర్డినేషన్ కమిటీని మేడ్చల్ జిల్లా పీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి ప్రకటించారు. కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంతరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, జ్యోత్స్నాశివారెడ్డి, కుత్బుల్లాపూర్ బీ–బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకుడు అవిజె జేమ్స్, మైనార్టీ నాయకుడు మమ్మద్ ఆరీఫ్‌లను నియమించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన శ్రీదుర్గభవానీ రజక సంక్షేమ సంఘం సభ్యులు కన్నయ్య, శ్రీనివాస్, లోవరాజు, గోవింద్, వెంకటేష్‌ల బృందంతో పాటు క్రిస్టియన్ నాయకుడు కల్లొజి రవికుమార్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన హన్మంతరెడ్డి మాట్లాడుతూ... రజక సంఘం ఎన్ని రోజులుగా వేచి చూస్తున్న దోభీఘాట్ నిర్మాణంతో పాటు కమ్యూనిటీ హాలును అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాతి

కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాతి అని ఐఎన్‌టీయూసీ నాయకుడు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ప్రవీణ గ్యాస్ ఏజెన్సీలో ఆదివారం ఆయన ఐఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... గత ప్రభుత్వం హయాంలో కార్మికులకు కనీస వేతనాలు లేకుండా ఇబ్బందులు పడ్డారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచేలా పరిశ్రమల యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకొచ్చి అమలు చేసేలా కృషి చేస్తానన్నారు. కార్మికులకు ఏ సమస్య ఉన్నా తాను అండగా ఉంటానని, హక్కుల సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్మిక నాయకులు శ్రీనివాస్, ఆనంద్, దేవా, యాదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కొండల్ రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నారి కుటుంబీకులను కలిసిన భరతసింహారెడ్డి



చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బీజేపీ నేత భరతసింహారెడ్డి

కుత్బుల్లాపూర్: వీధి కుక్కల దాడిలో మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్‌లో ఇటీవల విగ్రం ప్రసాద్ చిన్న కుమార్తె దీపాలి(రెండున్నర సంవత్సరాలు) రెండు రోజుల క్రితం వీధి కుక్కలు దాడి చేయడంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న భరతసింహారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బీజేపీ నుంచి చిన్నారి కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుత్ వర్ధన్, సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్, మధుసూదన్, బ్రిజేష్ జా, రాజు, అరవింద్, వెంకు, శ్రీరాములు, భోపాల్, శ్రీనివాస్ రెడ్డి,మహేష్, ప్రభాకర్, మహేష్, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.